క్లుప్తంగా

అశ్వవాహనంపై శ్రీవారు



శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీనివాసుడి ఊరేగింపు

బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని వేంకటరమణ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీవారు అశ్వవాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయం భక్తులతో గోవింద నామస్మరణతో మార్మోగింది. అశ్వవాహనం పూజకు సహకరించిన దాతలకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సతీ సమేతంగా శ్రీనివాసుడిని అశ్వవాహనంపై కూర్చోబెట్టి ఆలయం నుంచి ప్రధాన రహదారిపై గోవింద..గోవిందా అంటూ భక్తులు ఊరేగించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

సచివాలయం తనిఖీ

బ్రహ్మసముద్రం: మండలంలోని బ్రహ్మసముద్రం, భైరసముద్రం సచివాలయాలను ఎంపీడీఓ వెంకటనాయుడు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సచివాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు బాధ్యతతో పనిచేయడంతోపాటు ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం భైరసముద్రం సమీపంలో ఉపాధి పనులను ఆయన పరిశీలించారు.

కోటప్పకొండలో మంత్రి



మంత్రి ఉషశ్రీచరణ్‌ను సత్కరిస్తున్న అర్చకులు, కమిటీ సభ్యులు

కళ్యాణదుర్గం: రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ శుక్రవారం ఉదయం పల్నాడు జిల్లాలోని కోటివేల్పుల కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు, కమిటీ సభ్యులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ, అర్చకులు మంత్రికి స్వామి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు.

డీలర్ మృతి

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 21వ వార్డులో ఉన్న చౌక ధాన్యపు డిపో డీలర్ ఇమాముల్(65) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సతీమణి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి కుటుంబ సభ్యులను ఓదార్చి మృతదేహానికి నివాళులర్పించారు. కౌన్సిలర్లు డిష్ గోవిందు, పెద్ద వన్నూరుస్వామి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, నాయకులు మల్లికార్జున, పవన్‌కుమార్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలి

కుందుర్పి: విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచి విద్యతో పాటు సామాజిక సేవాభావం అలవర్చుకోవాలని స్థానిక రుషి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ సూచించారు. శుక్రవారం మండలంలోని వడ్డెపాళ్యంలో విద్యార్థులతో ఎన్ఎస్ఎస్ క్యాంప్ నిర్వహించి గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. సర్పంచ్ గోవిందమ్మ, ఎంపీటీసీ ఈర న్న, హెచ్ఎం వరలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

గాయపడిన యువకుడి మృతి



రామాంజనేయులు (ఫైల్)

రాయదుర్గం: పట్టణంలోని భంభం స్వామి ఏరియాకు చెందిన బోయ రామాంజనేయులు (30) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఈ నెల 16న ద్విచక్ర వాహనంలో వెళ్తూ కుక్క అడ్డురావడంతో అదుపుతప్పి కిందపడ్డాడు. బలమైన గాయాలవడంతో అతడిని కర్నూలుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. అతడికి భార్య భూమిక, ఐదు నెలల చిన్నారి ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సుమన్ తెలిపారు.

ఈ-కేవైసీ నమోదు చేయించుకోవాలి

వజ్రకరూరు: పీఎం కిసాన్ పథకానికి సంబంధించి ఈ-కేవైసీ చేయించుకోని రైతులు వెంటనే చేయించుకోవాలని ఏఓ శ్రీనివాస్ సూచించారు.శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్‌కు ఈకేవైసీ చేయించుకోని రైతులు మండల వ్యాప్తంగా 2,700 మంది ఉన్నారన్నారు. అలాగే అర్హులైన రైతులు వైఎస్సార్ రైతుభరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

- 'గడప గడప'లో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



కణేకల్లు: ఎస్.హనుమాపురంలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



ఉరవకొండ రూరల్: ఆమిద్యాల గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

రాయదుర్గం రూరల్/కణేకల్లు: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. రాయదుర్గం మండలంలోని కదరంపల్లిలో ఆయన రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాధవ రెడ్డి, గుమ్మఘట్ట జెడ్పీటీసీ మహేష్ , గుమ్మఘట్ట మండల మాజీ కన్వీనర్ గౌని కాంతారెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, నాయకులు రాజేంద్రరెడ్డి, శ్రీధరగట్టు చంద్రశేఖర్‌రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ ధనుంజయతో కలిసి శుక్రవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలోని 98 శాతం హామీలు నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దే అన్నారు. అయినా పచ్చబ్యాచ్ అక్కసు వెళ్లగక్కుతూ ప్రజలను వంచించే యత్నం చేస్తున్నారన్నారు. 2014 ఎన్నికల్లో అధికార దాహంతో 610 హామీలిచ్చి చంద్రబాబు అధికారంలోకి వచ్చాడన్నారు. అయితే ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలందరినీ వెన్నుపోటు పొడిచారన్నారు. స్థానిక టీడీపీ నాయకుడు కాలవ కూడా తమ అధినేతకు ఏ మాత్రం తక్కువ కాదన్నారు. దోచుకోవడం , దాచుకోవడం తప్ప, ఆయన వల్ల నియోజకవర్గ ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. కార్యక్రమంలో బోర్ వెల్ నాగిరెడ్డి, శివారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు దిలావరుల్లా, మాజీ వైస్ ఎంపీపీ బాబులు, మస్తాన్, మాజీ సర్పంచ్ బొజ్జప్ప, నగేష్ , రామకృష్ణారెడ్డి, వన్నూరుస్వామి, ముక్కణ్ణ, సహకార సంఘం అధ్యక్షుడు భీమన్న, ఎంపీటీసీ అరుణ్ కుమార్, తహసీల్దార్ మారుతి, ఎంపీడీఓ కొండయ్య, ఎంఈఓ నాగమణి, ఈఓఆర్డీ రఘురామారావు పాల్గొన్నారు.

- కణేకల్లు మండలంలోని ఎన్.హనుమాపురం గ్రామంలో శుక్రవారం 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, పైనేటి హర్షవర్ధన్‌తో కలిసి విప్ కాపు, జిల్లా రెడ్ క్రాస్‌సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఎమ్మెల్సీ మంగమ్మ, ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరాంజనేయులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బుక్‌లెట్ పంపిణీ చేశారు. అనంతరం విప్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పేదోళ్లు బాగు పడితే చంద్రబాబు, మాజీ మంత్రి కాలవ చూసి ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్‌యార్డు చైర్మన్ భోజరాజనాయక్, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, స్థానిక నాయకులు పైనేటి భరత్, సురేంద్ర, నారాయణస్వామి, సంతోష్, తిమ్మప్ప, ఫణీబూషన్, వై.శ్రీనివాసులు, ఉమ్మన్న, జి.వెంకటస్వామి, ఫణీంద్రగౌడ్, భాస్కర్‌రెడ్డి, కెనిగుంట రామిరెడ్డి, పాటిల్ బ్రహ్మానందరెడ్డి, మర్రేగౌడ్, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఉరవకొండ రూరల్: పేద ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని ఆమిద్యాలలో శుక్రవారం రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని చిన్న చిన్న సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటు హంద్రీనీవా, అటు హెచ్చెల్సీ ద్వారా సమృద్ధిగా తాగు, సాగునీరు అందడంతో గ్రామాల పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరగడంతో ఆమిద్యాల, రాకెట్ల, మోపిడి, కౌకుంట్ల తదితర గ్రామాల ప్రజలు పుష్కలంగా రెండు పంటలను సాగుచేసుకుంటున్నారన్నారు. ఆమిద్యాల లిఫ్ట్ పనులు పూర్తయితే ఆమిద్యాల, రాకెట్ల, సొల్లాపురం గ్రామాలకు చెందిన దాదాపు 10 వేల ఎకరాలకు నీరు అందుతుందన్నారు. ఇప్పటికే కాలువ తవ్వకాలు పనులు జరుగుతున్నాయి. కాలువకు భూములను కోల్పోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరాములు, ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, సచివాలయాల కన్వీనర్ తేజోనాథ్, పెన్నహోబిలం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అశోక్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ సుంకన్న, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, ఎంపీడీఓ చంద్రమౌళి, యువజన నాయకుడు రాజేష్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన పైప్‌లైన్ మరమ్మతు



అర్ధరాత్రి పైప్‌లైన్ మరమ్మతులను పర్యవేక్షిస్తున్న కమిషనర్ దివాకర్‌రెడ్డి

రాయదుర్గం: కణేకల్లు పంప్‌హౌస్ నుంచి రాయదుర్గం పట్టణానికి తాగునీటిని సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్ టీ వీరాపురం ఫారెస్ట్ వద్ద దెబ్బతిని ఫౌంటెన్‌లా నీరు ఎగిసిపడ్డాయి. ఎన్.హనుమాపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి వెళ్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి గమనించి మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డికి ఫోన్ చేసి విషయం తెలిపారు. గంటల వ్యవధిలోనే మరమ్మతు పూర్తిచేయాలని ఆదేశించారు. రంజాన్ పర్వదినం కారణంగా ఎట్టిపరిస్థితుల్లో నీటి కొరత రానీయొద్దన్నారు. విప్ ఆదేశాలతో రంగంలోకి దిగిన కమిషనర్ డీఈ రామమూర్తి, సిబ్బందితో కలసి లీకేజీ ప్రాంతాన్ని పరిశీలించారు. గురువారం ఉదయం నుంచి శుక్రవారం వేకువజాము వరకూ అక్కడే ఉండి రోజు వ్యవధిలోనే పనులు పూర్తయ్యేలా కమీషనర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. సాయంత్రం 4 గంటలకు ముస్లిం వార్డుల్లో నీటి సరఫరా జరిగేలా కృషి చేశారు. అవసరమైన ప్రాంతాలకు నీటి ట్యాంకర్లు కూడా సమకూర్చారు. దీంతో పట్టణ వాసులు విప్ కాపు, కమీషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కాలవా.. అభివృద్ధికి సాక్ష్యమిదిగో..!



'నాడు-నేడు' కింద రూ.92లక్షలతో నిర్మిస్తున్న పాఠశాల భవనాల వద్ద సెల్ఫీ తీస్తున్న విప్ కాపు

కణేకల్లు: ఎస్.హనుమాపురంలోని ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదులు శిథిలావస్థకు చేరుకున్నా.. గతంలో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం గానీ అప్పటి మంత్రి కాలవ శ్రీనివాసులు ఏమాత్రం పట్టించుకోలేదని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మండిపడ్డారు. ప్రస్తుతం ఈ స్కూల్ రూపురేఖలను మార్చేందుకు తమ ప్రభుత్వం రూ.92లక్షలు మంజూరు చేసిందన్నారు. కొత్త భవనాల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని త్వరలోనే పూర్తి కానున్నాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు పెద్దపీట వేశారన్నారు. మాజీ మంత్రి కాలువ ఈ స్కూల్‌పై చూపిన నిర్లక్ష్యం... తమ ప్రభుత్వం నిర్మిస్తున్న కొత్త భవనాలపై విప్ కాపు సెల్ఫీ వీడియో తీసి 'నువ్వేం చేశావ్' అంటూ సవాల్ విసిరారు.

నేడు ఈదుల్ ఫిత్ర్ రంజాన్

రాయదుర్గంటౌన్: నెలరోజుల పాటు నియమనిష్ఠలతో ముస్లింలు చేపట్టిన రంజాన్ ఉపవాస దీక్షలు శుక్రవారం ముగిశాయి. నెలవంక దర్శనం ఇవ్వడంతో 'ఈదుల్ ఫిత్ర్' రంజాన్ పండుగను శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకోనున్నారు. పట్టణంలోని ఈద్గా మైదానాలను ఈదుల్ ఫిత్ర్ నమాజ్ కోసం సిద్ధం చేశారు. బళ్లారి రోడ్డు వద్ద ఉన్న ఈద్గా మైదానం, కణేకల్లు రోడ్డ ఉన్న ఈద్గా మైదానంలో ప్రత్యేక నమాజ్(ఈదుల్ ఫితర్)కు ముస్లింలు సకాలంలో చేరుకోవాలని ఖాజీలు సైపుల్లా, అతావుర్ రెహమాన్ సూచించారు.

ఈదుల్ ఫితర్ నమాజ్ వేళలు:

బళ్లారి రోడ్డు ఈద్గా మైదానంలో నమాజ్ సమయం: ఉదయం 8 గంటలు
కణేకల్లు రోడ్డు ఈద్గా మైదానంలో నమాజ్ సమయం : ఉదయం 7.15 గంటలు
బీటీపీ రోడ్డు ఈద్ మైదానంలో నమాజ్ సమయం: ఉదయం 7.15 గంటలు

(ఎవరికైనా సమయానికి నమాజ్ లభించని పక్షంలో జామియా చౌక్‌మసీదులో ఉదయం 8.30 గంటలకు, దర్గా మసీదులో 9 గంటలకు ఈద్ నమాజ్ జరుగుతుంది)

రంజాన్ తోఫా పంపిణీ

ఉరవకొండ: పట్టణానికి చెందిన సవాబ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని పేద ముస్లిం కుటుంబాలకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వన్నూర్‌సాబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు (తోఫా) అందించారు. సంస్థ సభ్యులు రవికుమార్, నూరుద్దీన్, సల్మాభాను తదితరులు పాల్గొన్నారు.

లేగదూడల ప్రదర్శన

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్‌లో జాతీయ పశు కృత్రిమ గర్భధారణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం లేగదూడల ప్రదర్శన కార్యక్రమాన్ని జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ టీ.వి సుధాకర్ మాట్లాడుతూ పెయ్యదూడల పోషణ, వ్యాధులు, లింగ నిర్ధారిత వీర్యం ప్రాధాన్యత గురించి రైతులకు అవగాహన కల్పించారు. పశువైద్యాధికారి బి. వెంకట్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, నాయకులు ప్రసాద్‌రెడ్డి, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, కోటేశ్వరరెడ్డి, సిబ్బంది, పాడిరైతులు పాల్గొన్నారు.

రాగిజావతో రక్తహీనత నివారణ

రాయదుర్గం రూరల్: చిన్నపిల్లలు రక్తహీనతకు గురికాకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న గోరుముద్దలో రాగిజావను కూడా చేర్చారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని కదరంపల్లి లో ఎంఈఓ నాగమణి, హెచ్ఎం గంగాధర్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 120 మందికి ప్రభుత్వం సరాఫరా చేసిన జగనన్న గోరుముద్ద గ్లాసులను ఆయన శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు రాకెట్ల నారాయణరెడ్డి స్మారక క్రికెట్ టోర్నీ ఫైనల్

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో గత నెల 20న ప్రారంభమైన కమ్యూనిస్టు నేత కామ్రెడ్ రాకెట్ల నారాయణరెడ్డి స్మారక క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ శనివారం జరగనుందని నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టోర్నీ ముంగిపు కార్యక్రమంతో పాటు పార్టీ యువజన విభాగం జోనల్ చైర్మన్ ప్రణయ్‌రెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హాజరవుతారన్నారు.

ఈద్గా మైదానం శుభ్రం

ఉరవకొండ: రంజాన్ సందర్భంగా వేలాది మంది ముస్లింలు సామూహిక ప్రార్థనలు నిర్వహించే ఉరవకొండ ఈద్గా మైదానాన్ని సర్పంచ్ లలితమ్మ, ఈఓ గౌస్‌సాహెబ్ ఆధ్వర్యంలో సిబ్బంది శుభ్రం చేశారు. ఈద్గాకు వెళ్ళే రహదారిలో ముళ్ల కంపలు తొలగించి, గుంతలు పడ్డ చోట గ్రావెల్ వేయించి లెవెల్ చేశారు.

వేలం వాయిదా

రాయదుర్గంటౌన్: దేవదాయశాఖ పరిధిలోని రాణిఛత్రం (పాతబస్టాండ్) వద్ద టోల్‌గేట్ రుసుం వసూలు వేలం వాయిదా పడింది. శుక్రవారం ప్రసన్న వేంకటరమణస్వామి ఆలయంలో ఈఓ నరసింహారెడ్డి, ఉరవకొండ ఈఓ రామతులసి ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. గత ఏడాది కన్నా తక్కువ పాడడంతో అధికారులు వేలం వాయిదా వేశారు.

మహిళా సాధికారత సాధించాలి



మాట్లాడుతున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి

గుమ్మఘట్ట: మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేసి మహిళా సాధికారిత సాధించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని లక్ష్మీ మహిళా మండలికేంద్రంలో అధ్యక్షురాలు నాగమ్మ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో రాణించి అభివృద్ధి చెందాలన్నారు. చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ భరోసా కల్పిస్తున్నారన్నారు. వైకేపీ ఏరియా కోఆర్డినేటర్ గంగాధర మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ నిధి, సున్నా వడ్డీ , రుణ మాఫీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, కార్యదర్శి తిప్పమ్మ, సహాయ కార్యదర్శి పాలమ్మ, కోశాధికారి నాగమ్మ, ఏపీఎం కళానాయక్, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, బేలోడు సర్పంచ్ కోట్ల ఉమేష్, మాజీ సర్పంచ్ చిత్రశేఖరప్ప, గుమ్మఘట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



గుమ్మఘట్ట: మారెంపల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



వజ్రకరూరు: ధర్మపురిలో జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

గుమ్మఘట్ట/వజ్రకరూరు: నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ భవాని, ఎంపీటీసీ సభ్యుడు ఈరన్న తెలిపారు. గుమ్మఘట్ట మండలంలోని మారెంపల్లి లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. నయాపైసా లంచం లేకుండా ఇంటివద్దకే పథకాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశులు, గురుస్వామి, విరుపాక్షి, మారుతి, జగదీష్, రమేష్ , మహేష్, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే వజ్రకరూరు మండలంలోని ధర్మపురి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుధీర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాచ న్నగౌడ్, గ్రామ సచివాలయ కన్వీనర్ ఈశ్వరమ్మ, నాయకులు హనుమంతరెడ్డి, వైద్యనాథరెడ్డి, మహానందరెడ్డి, భరత్‌రెడ్డి, హనుమంతనాయుడు, శ్రీనివాసులు, వెం క ట్రామిరెడ్డి, అనంత్‌కుమార్, నారాయణప్ప తదితరులు పాల్గొ న్నారు.

చిరుధాన్య పంటలు సాగుచేయండి

కుందుర్పి: రైతులు ఖరీఫ్‌లో సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా చిరుధాన్య పంటలు సాగుచేసి అధిక దిగుబడులు సాధించాలని తహసీల్దార్ విజయకుమారి , ఏఓ మహేష్ సూచించారు. శుక్రవారం తెనగల్లు గ్రామంలో సేంద్రియ వ్యవసాయ పంటల సాగు, చిరుధాన్యాల పంటల సాగుతో లాభాలు తదితర అంశాలపై ఆర్డీటీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

వడదెబ్బపై అవగాహన

ఉరవకొండ రూరల్: మండలంలోని రాకెట్ల ఆరోగ్య కేంద్రం పరిధిలోని మూలగిరిపల్లిలో శుక్రవారం వడదెబ్బపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పనులకు వెళ్లే కూలీలు ఉదయం 10 గంటల్లోపు ఇంటికి చేరుకుని, సాయంత్రం 4 గంటల నుంచి పనులు చేసుకోవాలన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధుల మంజూరు

వజ్రకరూరు: మండలంలోని తొమ్మిది గ్రామ సచివాలయాల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.1.80 కోట్ల నిధులు మంజూరైనట్లు మండల పీఆర్ ఇంజినీర్ మణిభూషణ్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుర్తించిన పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు. మండల వ్యాప్తంగా తొమ్మిది గ్రామ సచివాలయాలకు ప్రభుత్వం రూ.1.80 కోట్ల నిధులు మంజూరు చేయగా.. ఒక్కో గ్రామ సచివాలయానికి రూ.20 లక్షల చొప్పున కేటాయించారన్నారు. మండలంలోని తట్రకల్లు, వెంకటాంపల్లి, రాగులపాడు, పీసీ ప్యాపలి, గడేహోతురు, చాబాల, గూళ్యపాళ్యం, వజ్ర కరూరు గ్రామ సచివాలయాలకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఆ నిధులతో సీసీ రోడ్లు, డ్రైన్‌లు, విద్యుత్ మరమ్మతులు చేపడతామన్నారు.

పశువులకు టీకాలు వేయించండి

కుందుర్పి: పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకాలు వేయించాలని పశువైద్యాధికారి ప్రసాద్ సూచించారు. ఈ నెలాఖరు వరకూ అన్ని గ్రామాల్లో తమ సిబ్బంది గాలికుంటు టీకాలు వేస్తారన్నారు. శుక్రవారం 950 పశువులకు టీకాలు వేశామన్నారు. ఇప్పటికే మండలంలోని 36 గ్రామాల్లో 12,436 పశువులకు టీకాలు వేశామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, సర్పంచ్ మారుతేశ్వరి, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

పౌష్టికాహార పంపిణీలో పారదర్శకత పాటించాలి

కుందుర్పి: పౌష్టికాహార పంపిణీలో అంగన్‌వాడీ సిబ్బంది పారదర్శకత పాటించాలని కంబదూరు ఐసీడీఎస్ సీడీపీఓ వనజ అక్కమ్మ సూచించారు. శుక్రవారం ఎనుములదొడ్డి సెక్టార్ పరిధిలోని ఎనుములదొడ్డి, ఎస్.మల్లాపురం అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీఓ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందజేయాలని ఆమె సూచించారు. పౌష్టికాహారం దుర్వినియోగం చేసినట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. సెంటర్లు మధ్యాహ్నం 3 గంటల వరకూ విధిగా కొనసాగించాలన్నారు. సీడీపీఓ వెంట సూపర్ వైజర్ జ్యోతి తదితరులు న్నారు.

రంజాన్ శుభాకాంక్షలు



విప్ కాపు రామచంద్రారెడ్డి



మాజీ ఎమ్మెల్యే విశ్వ



ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

రాయదుర్గం/ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు (ఈద్‌ముబారక్) తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని అన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లింలంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా అల్లాహ్‌ను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారన్నారు. అల్లాహ్ రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ, బీద, ధనిక తారతమ్యం లేకుండా దానధర్మాలు చేస్తూ సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారని గుర్తు చేశారు. అలాగే ప్రతి ఇంట్లో సుఖశాంతులు వెల్లివిరిసి బంధు, మిత్రులతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆకాంక్షించారు.

మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్

ఉరవకొండ: పట్టణ సమీపంలోని 42వ జాతీయ రహదారి పక్కన ఆగి ఉన్న పెట్రోల్ ట్యాంకర్‌ను శుక్రవారం ద్విచక్రవాహనంపై వెళుతున్న ఉమేష్ అనే వ్యక్తి వెనుక వైపు నుంచి ఢీకొట్టాడు. ప్రమాదంలో ఉమేష్ కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. జల్లిపల్లి నుంచి బొమ్మనహాల్‌కు వెళుతుండగా ప్రమాదం జరిగింది. అదే సమయంలో రాకెట్ల గ్రామంలో డ్యూ ముగించుకుని వస్తున్న కానిస్టేబుల్ రాజగోపాల్ తీవ్రంగా గాయపడ్డ అతడిని టాటా ఏస్ వాహనంలో ఎక్కించి చికిత్స నిమిత్తం ఉరవకొండకు తరలించారు. ఈసంఘటన చూసిన అక్కడ ఉన్న ప్రయాణికులు కానిస్టేబుల్‌ను అభినందించారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి

ఉరవకొండ రూరల్: మండలంలోని రాకెట్ల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇమాములు (68 శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి వేర్వేరుగా గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

బాల్యవివాహాలపై అవగాహన

బ్రహ్మసముద్రం: మండల కేంద్రలోని అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చైల్డ్ లైన్ సిబ్బంది సుహాసిని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ మాట్లాడారు. ఎక్కడైనా బాల్యవివాహాలు చేసినట్లయితే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 కి కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యవతమ్మ, అంగన్‌వాడీలు సత్యమ్మ, శాంతమ్మ, ఏఎన్ఎం రామలక్ష్మి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

పప్పుశనగ కొనుగోలుకు ఈ నెలాఖరు వరకూ గడువు

వజ్రకరూరు: పప్పుశనగ కొనుగోలుకు ఈనెలాఖరు వరకూ మాత్రమే గడువు ఉన్నట్లు వజ్రకరూరు పీఏసీఎస్ చైర్మెన్ సుధీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వజ్రకరూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పప్పుశనగ కొనుగోలుకు రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు ఈనెలాఖరులోపు కొనుగోలు కేంద్రానికి విత్తనాలను చేర్చాలని కోరారు. ఇప్పటి వరకూ 1,500 క్వింటాళ్ల పప్పుశనగ విత్తనాలను సేకరించామన్నారు.

చిరుత దాడిలో గొర్రె మృతి

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామానికి చెందిన కట్టుబడి గోపాల్‌కు చెందిన గొర్రెల మందపై శుక్రవారం చిరుత దాడి చేసింది. గోపాల్ తన గొర్రెల మందను రోజూ మాదిరే మేత కోసం తీసుకెళ్లగా ఒక్కసారిగా కొండ సమీపంలో చిరుత .. మందపై దాడి చేసింది. గొర్రెను చంపి తినింది. దీంతో సదరు రైతుకు సుమారు రూ.12 వేలకు పైగా నష్టం జరిగింది. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ ఎఫ్ఎస్ఓ (కదిరి) ప్రవీణ్ కుమార్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ లక్ష్మప్ప, బీట్ ఆఫీసర్ నాగేనాయక్‌లు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. చిరుత దాడిలో మృతి చెందిన గొర్రెకు పంచనామా నిర్వహించారు.

చిరుతల సంచారంపై ప్రత్యేక నిఘా

కళ్యాణదుర్గం ప్రాంతంలో చిరుతల సంచారంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు డీఎఫ్ఓ సందీప్ కృపాకర్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని గోవర్ధనగిరి గోశాలలో చిరుతల దాడి సంఘటనపై శుక్రవారం ఆయన స్పందించారు. కదిరి ఎఫ్ఎస్ఓ ప్రవీణ్ కుమార్, డీఆర్ఓ లక్ష్మప్ప, బీట్ ఆఫీసర్లు నాగేనాయక్, శ్రీనాథ్, సిబ్బందిలతో కలిసి గోశాలను తనిఖీ చేశారు. గోశాల నిర్వాహకులు గంగాధర్ శెట్టితో గోశాల పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు.